వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 121
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
ఫిబ్రవరి 01, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## షటిల్ విజేతలకు సన్మానం



8లో..

# యుద్ధభేరికి సిద్ధం



స్వతంత్ర భారత దేశంలో బీసీలు పూర్తిగా అణచివేతకు గురయ్యారు. ఇకపై అది చెల్లదంటూ బీసీ నేతలు హెచ్చరిస్తున్నారు. మాతో ఓట్లు వేయించుకుంటూ మీరు గద్దె మీద కూర్చుంటామంటే సహించేది లేదంటున్నారు. ఇకనుంచి ఓట్లు మావే..సీట్లు మావేనంటూ గర్జిస్తున్నారు. ఇంతకాలం బీసీల్లో ఉన్న వేర్వేరు కులాల మధ్య చిచ్చు పెట్టి గద్దెనెక్కిన నేతలకు ఇక కాలం చెల్లిందంటున్నారు. ఇప్పుడు మాదంతా ఒకటే కులం.. అదే బీసీ కులం అంటూ నినదిస్తున్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తోపాటు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక సంస్థలతో మొదలు పెట్టి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో సైతం 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించాలంటున్నారు. లేకుంటే రాజకీయ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరిస్తున్నారు. హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 2న నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా తరలి రానున్న బీసీలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే ఇంటికి ఇద్దరు చొప్పున సభకు హాజరు కావాలంటూ పిలుపు నిచ్చిన నేపథ్యంలో కనీసం రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..

- ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ ఎత్తున ఏర్పాట్లు
- రెండు లక్షలపైనే హాజరవుతారని అంచనా
- ఇంటికి ఇద్దరు రావాలంటూ పిలుపు
- రాష్ట్రం నలుమూలల నుంచి తరలి రానున్న బీసీలు
- అన్ని దారులూ వరంగల్ వైపు
- నేషనల్ మీడియా సైతం స్పెషల్ ఫోకస్



8లో..

## మధ్య తరగతి ప్రజలకు.. భారీ ఉపశమనం

- రూ.12లక్షల వరకు పన్ను మినహాయింపు
- వ్యాపార ప్రోత్సాహంపై దృష్టి | బడ్జెట్ - 2025



8లో..

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

- భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు
- పలుచోట్ల అన్నదానాలు



2లో..

## తల్లీ చల్లంగ చూడు

- రంగశాయిపేటలో ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం
- అధిక సంఖ్యలో హాజరైన స్థానికులు

# యుద్ధభేరికి సిద్ధం




- ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ ఎత్తున ఏర్పాట్లు
- రెండు లక్షలపైనే హాజరవుతారని అంచనా
- ఇంటికి ఇద్దరు రావాలంటూ పిలుపు
- రాష్ట్రం నలుమూలల నుంచి తరలి రానున్న బీసీలు
- అన్ని దారులూ వరంగల్ వైపు
- నేషనల్ మీడియా సైతం స్పెషల్ ఫోకస్

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 2న మధ్యాహ్నం నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి సర్వం సిద్ధం అయింది. రాజ్యాధికారమే లక్ష్యంగా కదంతొక్కుతున్నారు. స్థానికం నుంచి స్టేట్, సెంట్రల్ వరకు తమ సత్తా చాటేందుకు సిద్ధపడుతున్నారు. అయితే రాష్ట్రం నలుమూలలనుంచి బీసీలు అధిక సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేస్తున్నారు. బీసీ నేతలంతా అశీనులయ్యేందుకు వీలుగా పెద్ద స్టేజీని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి కనీసం ఇద్దరు సభకు హాజరు కావాలంటూ పిలుపునిచ్చిన నేపథ్యంలో అంచనాకు మించి బీసీలు తరలి వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు ప్రకటిస్తున్నారు.

### ఒకటే కులం..

జనాభాలో సగానికిపైగా ఉన్నా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురికావడంపై బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం బీసీల్లో ఉన్న వేర్వేరు కులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకున్నారని ఇక ముందు చెల్లదంటున్నారు. ఇప్పుడు మాదంతా ఒకటే కులం.. అదే బీసీ కులం అంటున్నారు. రానున్న రోజుల్లో బీసీల ఐక్యతతో తమ సత్తా ఏంటో చూపిస్తామంటున్నారు. ఇకపై ఓట్లు మావే..సీట్లూ మావేనంటున్నారు.

### గర్జిస్తున్న బీసీలు..

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో సైతం 50శాతం సీట్లు కేటాయించాలంటున్నారు. అదే విధంగా బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలంటున్నారు. జనాభాలో 6.2 శాతం ఉన్న ఉన్నత వర్గాలకు 10శాతం రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. బీసీల రక్షణకోసం అట్రాసిటీ చట్టం తేవాలని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీ-యింబర్స్‌మెంట్ కల్పించాలని, చేతి కుల వృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలని, నిరుపేద బీసీలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### అన్ని దారులు వరంగల్ వైపే..

రాష్ట్రంలోని అన్ని దారులు వరంగల్ వైపే సాగుతున్నారు. బీసీలంతా ఒక్కటై తమ సత్తా చాటేందుకు ఏర్పాటు చేసిన బీసీ రాజకీయ యుద్ధభేరిలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. ఇందుకుగాను హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానం ముస్తాబైంది. సభా ప్రాంగణమంతా పెద్ద పెద్ద హోర్డింగులతో నిండుకుంది. దారి పొడుగునా పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేశారు. పట్టణాలు, పల్లెలు హలో బీసీ.. చలో వరంగల్ అంటూ నినదిస్తున్నాయి. ఇప్పటికే పలువురు బీసీ నేతలు వరంగల్ లో మకాంవేసి సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో తరలివచ్చే బీసీలకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### స్పెషల్ ఫోకస్..

బీసీలంతా ఒకే తాటిపైకి వచ్చామంటూ ప్రకటిస్తున్నారు. ఈ సభ ఒక్క తెలంగాణకే కాదు యావత్ భారతదేశంలో కూడా ఓ విప్లవం తీసుకురాబోతున్నదంటున్నారు. లక్షలాదిగా తరలివచ్చే బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు పోలీసు అధికారులు సహాయసహకారాలు అందించాలని కోరుతున్నారు. అయితే భారీ అంచనాలతో ఏర్పాటు చేసిన ఈ సభపై రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలతోపాటు నేషనల్ మీడియా సైతం ఫోకస్ పెట్టింది. బీసీల్లో వచ్చిన చైతన్యాన్ని చూసేందుకు వారు కూడా వరంగల్ దారి పడుతున్నారు.






- రంగశాయిపేటలో ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం
- అధిక సంఖ్యలో హాజరైన స్థానికులు



## తల్లీ చల్లంగ చూడు



**వరంగల్ వాయిస్, కరిమాబాద్ :** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గ్రామ దేవత ప్రథమ వార్షిక మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కన్వీనర్లు గుండు పూర్ణచందర్, కొల్లూరి యోగానంద్, కేడల జనార్దన్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వైఎఫ్), ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రంగశాయిపేటలోని నెహ్రూ కూడలి, రామాలయం వద్ద గల బొడ్రాయిలకు ఉదయం నుంచి మహిళలు, భక్తులు విగ్రహలకు జలాభిషేకం చేశారు. ఉదయం 6 గంటలనుంచి మహిళలు జలాభిషేకాలు చేయడానికి బారులు తీరారు. బొడ్రాయి ఆవరణలో దంపతులచే సామూహిక హోమం నిర్వహించారు. గ్రామ పురోహితులు వెలిదే నరసింహమూర్తి, వెలిదే ప్రభాకర శాస్త్రి, వెలిదే భార్గవ శర్మ, వెలిదే ప్రదీప్ శాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ వైఎఫ్ సభ్యులు ఉత్సవ కమిటీ కన్వీనర్లు, గుండు పూర్ణచందర్, కొల్లూరి యోగానంద్, కేడల జనార్దన్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, శేర్ల అనిల్ కుమార్, కర్నె రవీందర్, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, మంతని సునీత, బజ్జూరి వీరేశం, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### రేపు బోనాల జాతర..

బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రంగశాయిపేటలో బొడ్రాయి బోనాల పండుగను ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. వేల సంఖ్యలో భక్తులు బోనాలతో తరలి వచ్చే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ వైఎఫ్ బాధ్యులు తెలిపారు.

## 161 చిన్నారులకు విముక్తి

- ఆపరేషన్ స్మైల్ విజయవంతం
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ వాయిస్, క్రైం :** ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 మంది చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుంచి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగిందన్నారు. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు ఉన్నారన్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన వారు 92మంది కాగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 69మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ కు చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించడమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు నిత్యం కొనసాగుతాయన్నారు. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

■ కేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్ అన్నారు. నగరంలోని దేశాయిపేటరోడ్డులో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం సోషల్ ఫెయిర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ సురేష్‌లాల్ ప్రారంభించి మాట్లాడారు. సామాజిక స్పృహ, సమాజంలో మార్పులపై చర్చించడానికి సోషల్ ఫెయిర్ ప్రదర్శనలు మంచి వేదికలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు, సంస్కృతులు సమాజాల ఏకీకరణను సులభతరం చేశాయని తెలిపారు. ప్రపంచీకరణ ఆర్థిక వృద్ధి ఉద్యోగకల్పన మెరుగైన జీవన ప్రమాణాలు వంటి అనేక ప్రయోజనాలను తెచ్చినప్పటికీ ఆదాయ అసమానత, ఉద్యోగ స్థానభ్రంశం, సాంస్కృతిక సజాతీయత వంటి సవాళ్లను కూడా సృష్టించిందని, అందువల్ల విద్యార్థులు, ప్రజలు సామాజిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ దేశంలో జనాభా పెరుగుదల అనర్థాలను, పట్టణీకరణ, ప్రపంచీకరణ సమాజంలోని మీడియా పాత్ర సామాజిక సమస్యలు, ప్రపంచ యుద్ధాలు, ప్రజల



మానసిక, శారీరకంగా శక్తి సమర్థత వ్యవసాయ రంగ అభివృద్ధి విషయాలపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సోషల్ ఫెయిర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ట్రస్మా ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, హడుప్సా ప్రధాన కార్యదర్శి టి.బుచ్చిబాబులు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, భౌగోళిక, సాంకేతిక అంశాలపై విద్యార్థులు శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహిత హత్య కేసులో ఐదుగురి అరెస్ట్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వివాహిత మహిళ నాగమణిని అతి కిరాతకంగా హత్య చేసి ఇంటి ముందు పూడ్చి పెట్టిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. జనవరి 16న మహబూబాబాద్ పట్టణంలోని సిగ్నల్ కాలనీలో నాగమణి అనే వివాహితను భర్త కాటి గోపి, అత్త లక్ష్మి, మామ రాములు, ఆడబిడ్డ దుర్గా, ఆడబిడ్డ భర్త మహేందర్, గోపి మేనమామ బత్తుల వెంకటేశ్వర్లు ఆరుగురు కలిసి నాగమణిని హత్య చేసి మృత దేహాన్ని ఇంటి ముందు బొంద తీసి పాతి పెట్టారు. స్థానికులు నాగమణి కనపడటం లేదని ప్రశ్నించి నిలదీయటంతో హత్య చేసిన విషయం బయటపడుతుందని అంతా ఇంటి నుంచి పరారయ్యారు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి.. ఇంటి ముందు గొయ్యిని త్రవ్వించగా నాగమణి మృతదేహం బయటపడింది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుల ఆచూకీ కోసం పోలీసులు విస్తృతంగా గాలించగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారని తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడు బత్తుల వెంకటేశ్వర్లును త్వరలో పట్టుకుంటామని ఎస్పీ చెప్పారు. మీడియా సమావేశంలో డీఎస్పీ తిరుపతి రావు, సీఐ దేవేందర్, ఎస్ఐలు, శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

5న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు





**వరంగల్ వాయిస్, వరంగల్ :** కుల గణన సర్వే ఆధారంగా జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించాలని వరంగల్ లో జరిగిన బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్రకౌన్సిల్ సమావేశం పిలుపునిచ్చినట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటిపాముల వెంకట్రాములు , దూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటిలో వివక్షకు నిర్లక్ష్యానికి గురైన బీసీ లందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు పాలకులపై సమర శంఖం పూరించాలని సమావేశం విజ్ఞప్తి చేసిందన్నారు. దేశ జనగణనలో బీసీ కులగణన జరపాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ఈ పార్లమెంటు సమావేశాలలోనే ప్రవేశపెట్టాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరిగిన కులగణన నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ నిర్ణయించి స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరపాలని డిమాండ్ చేశారు. వరంగల్ కు చెందిన చింతకింది కుమారస్వామిని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు, నేదునూరి రాజమౌళి, సీహెచ్. దశరథ్, బుచ్చన్న యాదవ్, పెరుగు కుమార్, వనం సత్యనారాయణ, ఏశాల అశోక్, బొడ్డుపల్లి కృష్ణ, కే.ప్రమీల, విజయుడు, పాశీకంటి లక్ష్మీ నరసయ్య, దీటి నరసయ్య, చింతకింది కుమారస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

# టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** టీచర్స్ క్లబ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో గోపతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.5000 విలువ గల ప్లేట్స్, గ్లాసెస్, పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ సేవే పరమావధిగా గోప తండా ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు మధ్యాహ్న భోజనానికి రాగిజావకి ఉపయోగపడే ప్లేట్లు, గ్లాసులు, విద్యార్థులకు ఉపయోగపడే పరీక్ష సామాగ్రిని అందిస్తున్న టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న టీచర్స్ క్లబ్ ప్రెసిడెంట్ చింతల సురేష్‌ను అభినందించారు. టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశామని, ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకై టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



పాల్గొన్న పెద్దనాగారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జానకి సుమన, గోపతండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుగులోతు చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సేవా కార్యక్రమాలలో టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షుడు కొండం నరసింహారెడ్డి, రాయపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు స్వప్న, శ్యామల, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరపెట్టె మహా యాత్రలో ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** శ్రీ శ్రీ లింగమంతుల స్వామి దేవరపెట్టె మహాయాత్రలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గొల్లగట్టు జాతరలో భాగంగా, తొర్రూరు మండలం చికటాయపాలెం గ్రామం నుంచి దేవరపెట్టెను తరలించే మహాయాత్రలో వారు పాల్గొని, భక్తులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవరపెట్టె మా నియోజకవర్గం నుంచి పోవడం చాలా సంతోషంగా ఉందని, మహాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ యాదవ్ ల కృషిని ప్రశంసించారు. అలాగే, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో జాతరను నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు, స్థానిక ప్రజలు జాతరను విజయవంతం చేయడానికి తమ సహకారం అందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని కొప్పుల గ్రామ మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి తండ్రి గోలి నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందగా శనివారం శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ లత–లక్ష్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి నందం, గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, దాసి శ్రావణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సావుల్ల కిష్టయ్య, అట్ల రమేష్, అట్ల తిరుపతి, పసునూటీ రాజయ్య, మామిడి శంకర్, దిండిగల నాగార్జున్, పెండ్యాల సారంగపానీ, దేవ్ పైడి, దేవ్ శ్రీధర్, పసునూటి సాంబయ్య, చాడ రాజిరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# కేయూ నూతన రిజిస్ట్రార్ ను కలిసిన పార్ట్ టైం అధ్యాపకులు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆచార్య రాంచంద్రంను కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శాలువా కప్పి, గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డా.నాగేశ్వర్ రావు, సుమంత్, మోహన్, శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్యాసుందర చారి, రవీందర్, రజినీకాంత్, డాక్టర్ జి.మాణిక్యరావు, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ వై .ప్రభాకర్, సోమలింగం లక్ష్మణ్, సీనియర్ పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే, కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ రీసర్చ్ స్కాలర్స్ శృంగారపు విష్ణు, జగదీష్ గౌడ్ ,సౌమ్య,బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, ప్రధాన కార్యదర్శి భీమన్న, కోశాధికారి రవితేజ, రాజు ,రమేష్ చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# 7న చలో హైదరాబాద్

## వాల్ పోస్టర్స్, కర పత్రాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని 26వ వార్డు మంద కొమురమ్మ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాదు వేల గొంతులు-లక్ష డప్పుల వాల్ పోస్టర్స్, కరపత్రాలను పాటమ్మ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పోలెపాక ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేష్, ఎంఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకన్న, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా, ఎంఎస్పీ జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి భిక్షపతి, ఎంఎస్పీ మహిళ అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎంఎంఎస్ మహిళ జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పులి సోమయ్య మాదిగ, నెల్లికుదురు మండల అధ్యక్షుడు తుళ్ల వెంకన్న, కేసముద్రం మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, సిరోలు మండల ఇంచార్జి కనకం బాబు, దంతాలపల్లి మండల నాయకులు మిడతపెల్లి సురేందర్, మధు దంతాలపెల్లి మండల అధ్యక్షుడు లింగన్న, నెల్లికుదురు మండల నాయకులు దైద నరసయ్య, మహిళా జిల్లా నాయకురాలు గుంటుక రేణుక, గుండెల సరిత, కోళ్ల చంద్రకళ, దైద వెంకటమ్మ పాల్గొన్నారు.

# పెద్దకొడపాక వాసికి యోగాలో గోల్డ్, కరాటేలో సిల్వర్ మెడల్

## టీజీ పోలీస్ గేమ్స్ లో సత్తా చాటిన శంకరయ్య గౌడ్




**వరంగల్ వాయిస్, శాయంపేట :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన తడక శంకరయ్య తెలంగాణ పోలీస్ గేమ్ లో సత్తా చాటి యోగాలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్, అదేవిధంగా కరాటే పోటీలలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించారు. ఆయన హైదరాబాద్ పీటీఓ హెడ్ క్వార్టర్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. చిన్నప్పటి నుంచి కష్టపడి విద్యాబుద్ధులు నేర్చుకొని దాంతో పాటు కొన్ని రోజులు తన కులవృత్తి అయిన గీతావృత్తిలో కూడా పనిచేసి ఉద్యోగం సాధించిన వ్యక్తిగా గ్రామ ప్రజలకు సుపరిచితుడు. హైదరాబాద్ పీటీఓ హెడ్ క్వార్టర్ నుంచి రాష్ట్ర పోలీస్ గేమ్స్ లో పాల్గొని మెడల్స్ పొందారు. ఈయన రాష్ట్రంలో ముఖ్యులకు యోగ గురువుగా కూడా యోగ నేర్పిస్తున్నారు. తడక శంకరయ్యకు యోగాలో మెడల్స్ రావడంతో గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారుల సైతం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతాంగానికి కాంగ్రెస్ సర్కార్ అండ



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని.. సొసైటీ ద్వారా రైతులకు రుణాలు అందించడం జరిగిందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్ జి, వైస్ చైర్మన్ మూడు ధర్మ, డైరెక్టర్లు కవాటి భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచి లోనే రవీందర్ పాల్గొన్నారు.

# సరైన సిద్ధాంత గ్రంధ ప్రణాళికతోనే పరిశోధన ముందుకు

## ◆ కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం



**వరంగల్ వాయిస్, కేయూ :** "సరైన సిద్ధాంత గ్రంధ ప్రణాళిక తోనే పరిశోధన ముందుకు వెళుతుంది" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల డాక్టర్ ఏటీబీటీ.ప్రసాద్ అధ్యక్షతన, కళాశాలలో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 ల మధ్య నిర్వహిస్తున్న పీహెచ్ డీ పరిశోధకుల కోర్స్ వర్క్ కార్యశాల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశోధనలో ప్రవేశం పొందినప్పటి నుంచి, సిద్ధాంత గ్రంధ సమర్పణ మధ్య కాలాన్ని సరిగా విభజించుకోవాలని, ముఖ్యంగా డేటా సేకరణ, గ్రంథాలయాల నుంచి డిజిటల్ వేదికల నుంచి డేటా సేకరణ, ప్రాధమిక డేటా సేకరణ వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని సమయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. సేకరించిన డేటాను అనాలసిస్ చేయటం, వచ్చిన ఫలితాలను పరిశీలించటం, అప్లై చేయటం, వాటికీ ఎంత సమయం ఇవ్వాలి అనేది చూడాలి, కార్యశాలలు, సెమినార్లు హాజరు కావాలి, నేర్చుకున్న విషయాలు అవపసన చేసుకోవాలి అప్పుడే పరిశోధకుడు తాను అనుకున్న సమయానికి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించగలరన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్.రామనాధ కిషన్, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ఎన్.ఐ.టీ వ్యాయామ విభాగ ఆచార్యులు ఆచార్య రవి కుమార్, ఆచార్య రమేష్ రెడ్డి, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి డాక్టర్ జే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రాంచంద్రంను శాలువా, జ్ఞాపిక, బొకేతో సన్మానించారు.

# సీఎంఆర్ ధాన్యం నిల్వకు ఆరేపల్లి గోదాం



**వరంగల్ వాయిస్, పరకాల :** సీఎంఆర్ ధాన్యం నిల్వకు పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఆరేపల్లి గోదామును వినియోగిస్తున్నామని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాములు వెల్లడించారు. ఈ మేరకు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గోదాంలో ఉన్న నిల్వను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం డీఎం రాములు మాట్లాడుతూ భూపాలపల్లిలో గోదాములు అందుబాటులో లేనందున 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఆరేపల్లి గోదాములో సీఎంఆర్ ధాన్యాన్ని నిలువ చేయడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాకు ఇక్కడి నుండే సన్న బియ్యం రవాణా చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న) హమాలీలకు నిల్వ ఉన్న బస్తాలను ఎత్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి, కార్యదర్శి జీవన్ కుమార్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని కోగిల్వాయి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన రేగుల శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని బీజేపీ పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్ పరామర్శించి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, సూర చందర్, బూత్ అధ్యక్షుడు చుక్క మహేందర్, పెరుగు స్పందన, నాయకులు గోల్కొండ రవి, సంగాణవెన వేణు, పాలకుర్తి శ్రీలత, సానబోయిన వేణు, మౌటం సమ్మయ్య, గోండ్లె సాంబయ్య, గోనెల ప్రవీణ్, గోల్కొండ సతీష్, మౌటం రఘు, మకుటం కేసి, రాజు, శామ్ గడబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# కేయూలోని ఓఎస్డీ పోస్టును మల్లారెడ్డికి ఇవ్వద్దు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీలో ఉన్న ఓఎస్డీ పోస్టును డాక్టర్ మల్లారెడ్డి ఇవ్వద్దని కేయూ విద్యార్థి సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం యూనివర్సిటీ కేయూ క్యాంటీన్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం విద్యార్థి సంఘాలు నాయకులు కలకోట్ల సుమన్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ చరిత్రలో ఎప్పుడు లేని పోస్టును కొత్తగా ఓఎస్డీ పోస్ట్ ఏర్పాటు చేసి ఇంకా అధికారం కోసం మల్లారెడ్డి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మల్లారెడ్డికి గనుక పదవి ఇస్తే పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళనలు చేస్తామని కేయూ విద్యార్థి సంఘ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేయూ విద్యార్థి నాయకులు మట్టేడ కుమార్, నమిల్ల సుమన్, విష్ణు, మంద శ్యాం, బరిగల సతీష్, భూక్య తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ లో ఉచిత గుండె వైద్య శిబిరం

## ■ డాక్టర్ర్ ఆర్.శ్రావణ్ కుమార్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 28 వరకు హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. ఆర్.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉచిత గుండె వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం డా.ఆర్.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రూ.3200 విలువ గల ఇన్వెస్టిగేషన్స్ అండ్ కన్సల్టేషన్స్ పూర్తిగా ఉచితమని, ఈ అవకాశం ఈ నెల 1 నుంచి 28 వరకు సమయం : ఉ. 10 నుండి సా. 5గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఈసీజీ/ 2డి ఎకో /గుండె వైద్యనిపుణుల కన్సల్టేషన్ / న్యూట్రిషనిస్ట్ కన్సల్టేషన్ ఉచితంగా అందిస్తున్నమని తెలిపారు. ఇతర ఇన్వెస్టిగేషన్స్ పై 50 శాతం రాయితీ డాక్టర్ సలహా మేరకు అవసరమైన వారికీ అందించబడునని తెలిపారు. క్రింది లక్షణాలలో ఏదైనా ఉన్నవారు సంప్రదించవచ్చన్నారు. ఉన్నట్టుండి గుండెదడగా అనిపించడం ఛాతి నుంచి ఎడమ చేయి వరకు నొప్పి వ్యాపించుట లేదా బరువులు మోసేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం/ ఛాతిలో నొప్పి ఉండటం వలన అలాగే కుటుంబ నేపథ్యంలో గుండె జబ్బులు ఉన్నవారు, అదుపులో లేని రక్తపోటు కలిగిన వారు, (బీపీ) అధికంగా మద్యం/పొగత్రాగే వారు, అదుపులో లేని మధుమేహం గలవారు ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డా. శ్రావణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ నమ్రత, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరినాథ్ గుప్తా, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరం

◆ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రం పార్టీ జిల్లా కార్యాలయంలో ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాదులో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాన్ని శనివారం తక్కలపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు భవిష్యత్ కార్యాచరణ పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న జాతీయ నూతన విద్యా విధానం, దేశ విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు అని దీనిపై విద్యార్థులు సంఘటితమై పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. విద్య కేంద్రీకరణ, విద్య వ్యాపారీకరణ, విద్య కార్పొరేటికరణ, విద్య కాషాయీకరణతో పాటు యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతీస్తూ వీటిని మూడు నాలుగు రకాలుగా విభజించి కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఇందుకు ఇటీవల విడుదల చేసిన యూజీసీ ప్రతిపాదనలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవారినే నియమిస్తున్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ఏ స్టాలిన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు 7850 కోట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నా వాటిని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్, భాషబోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జక్కుల భాను, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, పవన్, లవన్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని, కార్పొరేటర్ జక్కుల



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణం కేంద్రంలోని 62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీ హాల్ లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో శనివారం మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఉద్యోగాల రీత్యా డ్యూటీ పనులలో లీనమై వారి ఆరోగ్యాన్ని సరిగా పట్టించుకోకపోవడంమే షుగర్, బీపీ, వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, కాబట్టి అందరూ సమయానికి తగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. బీపీ, షుగర్, గుండె పరీక్షలు ఉచితంగా ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారని కావున ప్రజలందరూ ఈ క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. అలాగే ప్రజల ఆరోగ్యాల కోసం ప్రజలకు సహకరిస్తూ ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన బిగ్ టీవీ, మెడికవర్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజాలి, కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళలు, సోమిడి ప్రజలు బిగ్ టీవీ సభ్యులు, మెడికవర్ వైద్య డిపార్ట్మెంట్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

# మానవ హక్కుల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కమిటీ రంగారెడ్డి మేడ్చల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్, విశిష్ట అతిథిగా లీగల్ అడ్వైసర్ వంశీకృష్ణ, స్పెషల్ గెస్ట్ మదన్మోహన్, డాక్టర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు, రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లీగల్ టీం మాట్లాడుతూ మహిళల హక్కులు, మానవ హక్కులు, చైల్డ్ ప్రొటెక్షన్, కన్జ్యూమర్ ప్రొటక్షన్ లకు రాజ్యాంగ పరిరక్షణ కమిటీ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాతపల్లి సాయిరాం, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కందికొండ గిరిజరాని, శేర్లింగంపల్లి రేణుక, ఉప్పల్ నియోజకవర్గం అశ్విని, సికింద్రాబాద్ నియోజకవర్గం భాస్కర్, రోహిత్, మహబూబాబాద్ జిల్లా శిరీష తుంగతుర్తి కాన్స్టెన్సీ రామాంజనేయులు, గౌస్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బంగారు పతక విజేత వైష్ణవికి సన్మానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఎలగందుల వైష్ణవి హ్యాండ్ బాల్ ఆటలో జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించింది. ఇటీవల జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17 బాలికల విభాగంలో నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ తరపున ఆడి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థిని వైష్ణవిని పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం సన్మానించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ పుట్టా రమేష్ మాట్లాడుతూ హ్యాండ్ బాల్ ఆటలు మరింతగా రాటుదేలి మరెన్నో పతకాలను సాధించి, అంతర్జాతీయ స్థాయిలో కూడా మన కరీమాబాద్ పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు.

విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన వైష్ణవిని, పీఈటి అనిల్ ను ఉపాధ్యాయులు రాజ్ కుమార్, రాజమౌళి, కొంగ శ్రీనివాస్, శ్రీవాణి, పోగు అశోక్, తిలక్, శైలజ, అంజూం, అనూష, గౌస్ మోహియుద్దీన్ , కరుణ కుమారి, శేషాచారి, నారాయణరెడ్డి వెంకటరమణ తదితరులు అభినందించారు.

# కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ నెల హైదరాబాద్ ఉప్పల్ కేకేఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారు రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 24 జిల్లాల నుంచి సుమారు 580 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీలలో వరంగల్ జిల్లా కరీమాబాద్ ప్రాంతంలో గల కివి హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఫైట్ అండ్ కటాస్ విభాగంలో బంగారు, వెండి పథకాలు సాధించారు. వీరిలో జమన్ జ్యోతి లలిత్ కుమార్ బంగారు పతకం, సౌతకారి వరుణ్ వెండి పతకం, మాటేటి యోజిత్ వెండి పథకం సాధించడం జరిగింది. వీరిని వీరిని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్, కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజని, కిక్ బాక్సింగ్ కోచ్ బండారి సంతోష్, యు.రణదీప్ విద్యార్థిని, విద్యార్థులను, కోచ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# గాడిపెల్లి సునీల్ కుమార్ కు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం పరిశోధకుడు గాడిపెల్లి సునీల్ కుమార్ గౌడ్ డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్. కృష్ణంరాజు సునీల్ కుమార్ కు డాక్టరేట్ ప్రకటించారు. "రిలేషన్ షిప్ బిట్ విన్ బాడీ టైప్స్ అండ్ ఫిజికల్ ఫిట్ నెస్ వేరియబుల్స్ అమాంగ్ ఇంజినీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఇన్ వెస్ట్ తెలంగాణ" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్. పి. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్ డీ పూర్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి చక్రయ్య-భాగ్యలక్ష్మి కుమారుడు సునీల్ కుమార్ చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుతూ ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్ డీ వరకు కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించారు. ప్రస్తుతం జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధన పూర్తి చేయడంలో సహకరించిన పీహెచ్ డీ గైడ్ ప్రో.వెంకట్ రెడ్డి, డిపార్ట్ మెంట్ హెడ్ ప్రొ.రాజేష్ కుమార్, ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.లక్ష్మీకాంత్ రాథోడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రొ.బిడ్ల సునీల్ కుమార్, యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ ప్రొ.దీప్లా, ప్యానెల్ బోర్డ్ ఎగ్జామినర్స్ డాక్టర్. సిద్ధ జగన్ మోహన్, డాక్టర్. పి.సుప్రీయ, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, జేఎన్టీయూ మంథని కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్. బి.విష్ణువర్ధన్ కు ఈ సందర్భంగా డాక్టర్. సునీల్ కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 3 నుంచి క్రీడా పోటీలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర క్రీడా, యువజన మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో ఏటూరునాగరం మండల కేంద్రంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 3,4 తేదీల్లో యూత్ వలంటీర్ పురుషోత్తం యాదవ్ ఆధర్యంలో నిర్వహించారు. ఈ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఈవెంట్స్ లో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు పందెం, తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే ఔత్సాహిక యువతీ, యువకులు, క్రీడ జట్లు వారిపేర్లను ముందుగానే 8099245757 కు ఫోన్ ద్వారా నమోదు చేసుకోగలరు. ఈ క్రీడల్లో ఎంపిక కాబడిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది.

# కనుల పండుగగా మార్కండేయ జయంతి వేడుకలు

➲ మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతుల ప్రత్యేక పూజలు

➲ హోమం, ప్రత్యేక పూజల్లో పద్మశాలి కులస్తులు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మార్కండేయ జయంతి వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కనుల పండువగా కొనసాగాయి. మార్కండేయ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో మార్కండేయ చిత్రపటానికి పద్మశాలి కులస్తులు పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హసన్ పర్తిలో మార్కండేయ దేవస్థాన కమిటీ, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను స్థానిక మార్కండేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించగా, వరంగల్ మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై మార్కండేయుడికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేయర్ దంపతులను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించగా, అన్నదాన కార్యక్రమాన్ని ప్రభాకర్ ప్రారంభించారు. ఆలయ అర్చకులు గురుమూర్తి భద్ర దేవ్ ఉదయం నుండి గంగా సేకరణ ధ్వజారోహణ కలశ స్థాపన కలశ గణపతి పూజ, స్వస్తివాచనం అఖండ దీప స్థాపన, మంటపారాధన, స్వామి వార్లకు పంచామృతాభిషేకం, మంగళ హారతి, మంత్ర పుష్పం లోక కల్యాణార్థం, నవగ్రహ పూజ, విశ్వశాంతి హోమం పూర్ణహుతి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతా అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, నల్ల సత్యనారాయణ, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కేదాసి రాకేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మార్కండేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు సత్యారి సంతోష్ కుమార్, శ్రీనివాస్, పరపతి సంఘం అధ్యక్షులు చేరాల రవీందర్, గడ్డం సత్యనారాయణ, కనుకుంట్ల ప్రశాంత్, భరత్ కుమార్, బిట్ల వెంకటేశ్వర్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం 4వ డివిజన్ రెడ్డికాలనీ అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ" జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి డివిజన్ లో స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుజ్జపు రమేష్, కోశాధికారి నరెట్ల మహేందర్, ఉపాధ్యక్షుడు దుంపేటి నరేందర్ బాబు, బేతి రమేష్, ముఖ్య సలహాదారు గంజి రాజేందర్, తేరాల శ్రీధర్, గోరంట్ల రాజ్ కుమార్, కూచన సురేష్, బత్తుల మహేందర్, కొంగ సారంగపాణి, కూరపాటి శ్రీనివాస్, కందకట్ల నరేష్, చెన్నూరి రాజు, దుంపేటి నవీన్ కుమార్, మాచెర్ల అరుణ, దుంపేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కాశిబుగ్గ పద్మా నగర్ లో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పద్మశాలి సేవా సంఘం పద్మనగర్ కాశిబుగ్గ మార్గండేయ భవన్ లో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా సేవా సంఘం అధ్యక్షుడు గంజి సాంబయ్య, పరపతి సంఘ అధ్యక్షుడు డా. మామిడి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండాలని, ఆదివారం జరగబోయే "బీసీ రాజకీయ జయభేరి"లో పద్మశాలి కులబాంధవులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల ఉపేందర్, మాటేటి అశోక్, బైరి రఘుపతి, కుసుమ సారంగం, వడ్డేపల్లి శ్రీనివాస్, దూడం అనిల్, బోప్పరాతి రమేశ్, జంగం సదానందం, ఆడెపు సాంబయ్య, కోట సారంగం, కోట సతీష్, దాసరి రాజు, తుమ్మ హరిష్, పద్మ పురోహితులు ఆమంచ యాదగిరి, రాచెర్ల రాజు పాల్గొన్నారు.

### పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ శివ భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను కొత్తూరు పోచమ్మ గుడి ఆలయంలో పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు అధ్యక్షుడు తౌటం విజేందర్, ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు చిప్ప మురళి, బింగి చంద్రశేఖర్, పాశికంటి సుధాకర్, రామ వెంకటయ్య, సహాయ కార్యదర్శులు తౌటం ఆనందం, బింగి సురేష్, కార్యవర్గ సభ్యులు బింగి అనిల్ కుమార్, కొక్కుల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, పాలకుర్తి టౌన్ :** పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని పట్టణ పద్మశాలీ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెనుగొండ రమేష్, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, పోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలకమారి సోమేశ్వర్, చిలకమారి శ్రీధర్, కామారపు సునీల్, శివ, చిలకమారి ప్రసాద్ పాల్గొన్నారు.

## మానుకోటలో హైకోర్టు జడ్జి పర్యటన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ జడ్జీ జస్టీస్ సూరేపల్లి నందని తన వ్యక్తిగత పర్యటనలో భాగంగా మహబూబాబాద్ పట్టణ పరిధిలోని అనంతాద్రి శ్రీస్వయంభు వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన హైకోర్టు జడ్జి సూరిపల్లి నందని మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, గౌరవ జడ్జినీ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.క్రాంతి కుమార్, జిల్లా జుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సభ్యులు గౌరవ జడ్జిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్జి ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అమరేందర్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్, టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ముబీన్ అహ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్, పూస శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ టి.కె.స్వరూప శివకుమార్, సీనియర్ సూపరింటెండెంట్ శైలజ, సంతోష్ పాల్గొన్నారు.

# మాదిగ జాతి అభ్యున్నతికీ పుల్లా ఫ్యామిలీస్ కృషి గొప్పది



**వరంగల్ వాయిస్, భీమారం :** మాదిగ జాతి అభ్యున్నతికి పుల్లా ప్యామిలిస్ కృషి గొప్పదని ప్రముఖ సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కొనియాడారు. శనివారం వర్సిటీ వద్ద గల భీమారం ఎస్సీ కాలనీలో మాదిగ కుటుంబాలకు డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రిటైర్డు ఆడిషనల్ ఎస్పీ పుల్లా సంజీవరావులు హాజరై మాట్లాడారు. పుల్లా ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో చేస్తున్న డప్పుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో మాదిగ జాతిలో నూతన స్ఫూర్తిని నింపుతోందన్నారు. మాదిగలంతా అదే స్ఫూర్తితో వారి గ్రామాల్లో, ప్రాంతాల్లో ఉచిత డప్పుల పంపిణీ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు..వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఉద్యమ స్ఫూర్తితో మాదిగలంతా హైదరాబాద్ లో జరిగే సభకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డప్పుల కళాకారులు భీమారంలో డప్పులతో ర్యాలీ, ప్రదర్శనలు చేపట్టారు. మిట్టపల్లి సురేందర్ పాటలు పాడి హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్, సంగాల సుధారాణి, పుల్లా కొమురయ్య, పుల్లా శోభన్ బాబు, మున్నూరుకాపు సంఘం నేత తిరుపతి పటేల్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్టా భిక్షపతి, భీమారం డప్పు కళాకారుల సంఘం ప్రెసిడెంట్ సంగాల నాగరాజు, మొగిలి, శ్రీధర్, శ్రీనివాస్, రమేశ్, సుధాకర్, సన్నీ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పునరావాస పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దివ్యాంగులకు 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక పునరావాస పథకం (ఎకనామికల్ రిహాబిలిటేషన్ స్కీం) ద్వారా జీవనోపాధి, స్వయం ఉపాధి, కుటీర పరిశ్రమలు పెట్టుకొనుటకు మహబూబాబాద్ జిల్లాలో ఉన్న మండలాలు, మునిసిపాలిటీలకు (మండలానికి, మునిసిపాలిటీకి ఒక యూనిట్ చొప్పున) 100 శాతం రాయితీతో రూ.50,000/– వేల చొప్పున మొత్తం 21 యూనిట్లు మంజూరు చేసి ఉన్నారు. కాబట్టి అర్హులైన దివ్యాంగులు tsobmms.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి ఎం.ధనమ్మ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఈనెల 2 నుంచి 12 వరకు పొడిగించారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఆమె పేర్కొన్నారు.






# ఫస్ట్‌లుక్ రిలీజ్..

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షాన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.

## డెడికేషన్‌కు హాట్సాఫ్ ..

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ చైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్ధతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌చైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.







## తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్) లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.

## మూడో పెళ్లికి సిద్ధం

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడిరగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడిరచలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

## మనం చేసే ర్యాగింగ్

### ఇతరుల ప్రాణాలు హరిస్తుంది



''రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి'' అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.



# ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

- భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు
- పలుచోట్ల అన్నదానాలు



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** అఖిలభారత పద్మశాలి కుల బాంధవులు, కాశిబుగ్గ మిత్రమండలి ఆధ్వర్యంలో శనివారం కాశిబుగ్గ చౌరస్తాలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 3000 మందికి అన్న ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు గుండు ప్రభాకర్, ఆడెపు రవీందర్, సాంబారి సమ్మారావు, గుండేటి నరేంద్ర కుమార్, వద్నాల నరేందర్, భయ్యా స్వామి, గుల్లపల్లి రాజకుమార్, గుండేటి కృష్ణమూర్తి, గోరంట్ల మనోహర్, ముల్క సురేష్, వేముల నాగరాజు, వంగరి రాంప్రసాద్, క్యాతం రంజిత్, మాటేటి విద్యాసాగర్, ఆడెపు సదానందం, సాంబారి మల్లేశం, వంగరి రవి, దాసి శివకృష్ణ, దుస్సా కృష్ణ, కుసుమ సారంగపాణి, మండల చందు, కోడం శరత్, మామిడి ఈశ్వరయ్య, బండారి శ్రీనివాస్, ఆకేన వెంకటేశ్వర్లు, కాశీబుగ్గ పద్మశాలి కుల బాంధవులు, కాశీబుగ్గ మిత్రమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**ట్రస్టు భవనంలో..**

శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లోని పద్మశాలి సేవా సంఘం ట్రస్టు భవనంలో ట్రస్ట్ అధ్యక్షులు సుంకనపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తమార్కండేయుడి ఆశీస్సులు సదా ఉండాలన్నారు. పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉంటూ ఫిబ్రవరి 2న జరుగనున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోషికొండ సుధాకర్, గోరంటాల రాజు, ఆకెన వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, స్వర్గం దశరథం, కోమాకుల నాగరాజు, బింగి మహేష్, గాదే ప్రభాకర్, చిలుపూరి మల్లేశం పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘంలో..**

కరీమాబాద్ పద్మశాలి సంఘంలో శనివారం మార్కండేయ జయంతిని అధ్యక్షుడు గోరంటల సాంబయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎలగొండ రవి, కోశాధికారి కోడం హరి, కమిటీ సభ్యులు పత్తిపాక సాంబాశివుడు, మాటేటి దిలీప్, గుడిమల్ల నరేష్, ఆడెపు శోభరాణి, తేలు అరుణ, గోరంటల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



**కరీమాబాద్ లో..**

కరీమాబాద్ గుండు బావుల ప్రాంతంలోని పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు కుసుమ సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 400మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వంగరి రాజు, వెన్నం శ్రీనివాస్, మాచర్ల రవి, పుట్ట భోగేశ్వర్, చిలువేరు రవీందర్, బత్తిని సాంభయ్య, కందగట్ల శ్రీనివాస్, మామిడాల ఉమేష్, వంగరి శ్రీనివాస్, కొంగ గణేష్, వంగరి సాంభమూర్తి, వంగరి హరి, సామయల సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**మార్కండేయ కాలనీ లో..**

భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా మార్కండేయ కాలనీ (మంగలి కుంట)లో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గుండు శ్రీనివాస్, కోతం సంగీత్, చిప్పా వెంకటేశ్వర్లు, కాశెటి వేణు, బూర వేణు, బూర రమేష్, చిలుక శ్రీధర్, దుబాసి అశోక్, ముంద్రాతి అనిల్, కొంగ రవి, బండి శ్రీనివాస్, రాచర్ల రమేష్





# మధ్య తరగతి ప్రజలకు.. భారీ ఉపశమనం (బడ్జెట్ - 2025)

## వ్యాపార ప్రోత్సాహంపై దృష్టి

**- సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025 బడ్జెట్ లో ఆర్థిక వృద్ధి, మధ్య తరగతి ప్రజలకు పన్ను ఉపశమనం, వ్యాపార ప్రోత్సాహంపై దృష్టి సారించిందని సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవ రెడ్డి అన్నారు. ప్రధానంగా రూ.12 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు, మూలధన వ్యయం పెంపు, ఎంఎస్ఎంఈ మరియు స్టార్టప్ కు మద్దతు, భీమా రంగంలో ఎఫ్డీఐ సంస్కరణలున్నాయన్నారు. అయితే, దీర్ఘకాలిక పెట్టుబడులపై ప్రభావం, ఆర్థిక స్థిరత్వం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. సెక్షన్ 87A కింద రిబేట్ రూ.7 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంపుతో స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేలతో కలిపి మొత్తం రూ.12.75 లక్షల పన్ను మినహాయింపు లభిస్తుందన్నారు. దీంతో మధ్య తరగతి ఆదాయ వర్గాలకు పెను ఊరట లభిస్తుందన్నారు. ఇందుకు గాను రూ.10,000 కోట్లు స్టార్టప్ల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారన్నారు. దీంతో మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

## ఇది బీహార్ ఎన్నికల బడ్జెట్

**- సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి**



రూ.50,65,345 కోట్లతో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొండి చేయి చూపిందని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. వరంగల్ మహా నగర అభివృద్ధికి అమృత్, హృదయ్ లాంటి పథకాలకు సరైన నిధులు కేటాయించకుండా నగర అభివృద్ధికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. ఉత్తర దక్షిణ భారతదేశానికి కూడలిగా ఉన్న కాజిపేట అభివృద్ధికి మొండి చేయి చూపెట్టిందన్నారు. ఈ మధ్య కాలంలో మామునూర్ ఎయిర్ పోర్ట్ ను రెండేండ్లలో పూర్తి చేసి జిల్లా ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తామని ఊదరగొట్టిన బీజేపీ బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఏమి కేటాయించలేదన్నారు. ఈ బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అనేకంటే బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ అంటూ ప్రభాకర్ రెడ్డి విమర్శించారు.

## వేతన జీవులను నిరాశపర్చిన బడ్జెట్

**- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.అశోక్**



ప్రభుత్వ ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూసిన కేంద్ర బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర నిరాశకు గురి చేసిందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.అశోక్ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ రూ.8 లక్షల వరకు సేవింగ్స్ కు అవకాశం కల్పించి, రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇచ్చినట్లుగా అంకెల గారడి చేస్తున్నారని విమర్శించారు. ఆదాయపు పన్ను పరిమితిని రూ.15 లక్షలకు పెంచాలని, మినహాయింపులు రూ.10 లక్షల వరకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ

**- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్**



ఇది సంక్షేమ బడ్జెట్.. సంస్కరణల బడ్జెట్ అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అన్నారు. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు. తెలంగాణతో సహా దేశంలో లక్ష రూపాయలలోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం అన్నారు.

# షటిల్ విజేతలకు సన్మానం

**ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో జిఎఎన్ఐఎస్ హనుమకొండ టీబీఏ సభ్యులు కట్ల శ్రీనివాస్, వేణు విజేతలుగా నిలిచి వరంగల్ కీర్తిని ఇనుమడింపజేశారని టీబీఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం ఇండోర్ స్టేడియంలో బ్రాంజ్ మెడల్ సాధించిన శ్రీనివాస్, వేణులను శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందజేశారు. కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో 45+ డబుల్ విభాగంలో కట్ల శ్రీనివాస్, వేణు విజయం సాదించారన్నారు. అదే విధంగా రాష్ట్ర పురుషుల షటిల్ బ్యాడ్‌మెంటన్ వివిధ ఈవెంట్లలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజయం సాధించిన వారిని కూడా ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీఏ సెక్రటరీ కామద్రి పవన్, కోశాధికారి గడ్డం కేశవమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మడపల్లి, ఉపాధ్యక్షులు పోరిక విజయ్‌కుమార్, కిరణ్, రాజు, వేణు, రఘోత్తమ్‌రెడ్డి, కె.శ్రీనివాస్, పూజారి విజయ్, బాలకృష్ణ, కె.సుధాకర్, మహేందర్‌రెడ్డి ,క్రిష్ణ, ప్రభాకర్‌రావు, డాక్టర్ రవికుమార్, సంపత్, రాజు జూనియర్ కోచ్, డాక్టర్ శ్రీధర్, శశి, అరుణ్, కె.మధుకర్, చల్లా రాజుయాదవ్, బుర్ర సుధాకర్, పి.రాజారెడ్డి, కె.రమణారెడ్డి, సతీష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నవీన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, విక్రమ్ రెడ్డి, జి.ప్రేమ్, హరిక్రిష్ణ, మోహన్‌రావు, బిక్షపతి, సతీష్, షటిల్ కోచ్ కూరపాటి రమేశ్ తదిరులు పాల్గొన్నారు. అనంతరము అల్పాహార విందు ఇచ్చారు.

# స్వతంత్ర సమరయోధురాలు మృతి



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** నర్సంపేట పట్టణానికి చెందిన స్వతంత్ర సమరయోధురాలు కీసరి ముత్తమ్మ (100) శనివారం మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు కీసరి ముత్తయ్య స్వతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయనకు సపర్యలు చేయడంతో ముత్తమ్మకు కూడా స్వాతంత్ర భావాలు అబ్బాయి. నాటి ప్రభుత్వం ముత్తయ్యను స్వతంత్ర సమరయోధుడుగా ఎంపిక చేసింది. అతనికి 15 సంవత్సరాల క్రితం గుండెపోటు రాగా మృతి చెందాడు. గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ముత్తమ్మ ఈరోజు ఉదయం తొమ్మిది గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు కీసరి వెంకటేశ్వర్లు (బాబు), కీసరి నరేందర్లు వున్నారు. పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు ముదిరాజ్ సంఘం కుల పెద్ద మనిషిగా కొనసాగుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com